# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 10 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం







# అధికారుల తప్పిదాలకు రైతులకు అగచాట్లు

- సమస్యల పరిష్కారానికి వెల్లువెత్తుతున్న ధరఖాస్తులు
- స్పష్టత ఇవ్వని ఉన్నతాధికారులు

**కోదాడ,ఆగస్టు 9 (నినాదం న్యూస్):** అధికారులు చేసిన తప్పిదాలకు పలువురు అన్నదాతలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన అధికారులు చేసిన తప్పిదాలకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 1 నుంచి రూ. 1.5లోపు పంట రుణాలు కలిగిన అనేకమంది రైతుల పేర్లు గల్లంతయ్యాయి. ప్రభుత్వం రుణమాఫీ పథకం అమలులో రేషన్కార్డునే ప్రమాణికంగా తీసుకుని కుటుంబానికి రూ. 2లక్షల రుణమాఫీ పథకానికి పచ్చజెండా ఊపింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో ఆధార్ కార్డు నమోదు చేయడంలో బ్యాంకులో పనిచేసే సిబ్బంది చేసిన తప్పిదాల పుణ్యమా అని కుటుంబాలకు సంబంధం లేని -మిగతా 2లో

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ ముజుముల్లా ఖాన్

**ఖమ్మం, ఆగస్టు 9, (నినాదం న్యూస్):** ప్రజల భవిష్యత్తు తీర్చిదిద్దేది చదువని, ప్రతిఒక్కరు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ నుండి జెడ్పి సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువు ఒకటే మూలమని అన్నారు. చదువు ద్వారా ఎంతటి స్థాయినైన చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆదివాసీ సాంప్రదాయాల ద్వారా నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఆర్థికంగా కాకుండా, ఆరోగ్యపరంగా, ప్రకృతిలో మమేకమై, ఒక చక్కటి సంతోషకరమైన జీవనం గడపడం ఆదివాసీల నుండి నేర్చుకోవాలన్నారు. ఆదివాసీలు మారుమూల ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని, విద్యాపరంగా, ఆరోగ్యపరంగా, మౌలిక వసతుల పరంగా సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నుండి, జిల్లా యంత్రాంగం నుండి పూర్తి మనసుతో సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి స్థానిక గిరిజన భవనంలో ఆదివాసీల జెండా ఆవిష్కరణ చేసి, కొమురం భీం, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిజన భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏవో నారాయణ రెడ్డి, ఏటిడివో లు, ఏసీఎంఓ లు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం

**కోదాడ,ఆగస్టు 9 (నినాదం న్యూస్):** కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ స్వాగతం పలికి స్థానిక నాయకుల తో కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణాలు మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్ టియూసీ నియోజకవర్గ



అధ్యక్షులు కాసర్ల. శ్రీను, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ఎమ్మెల్యే

**కొల్చారం ఆగస్టు 9(నినాదం న్యూస్)**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా రెడ్డి శుక్రవారం సందర్శించారు. విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

స్థానిక ఎమ్మెల్యే సంతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం వలన పర్యావరణ రక్షించడంతోపాటు కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. తరువాత సీనియర్ పాత్రికేయులు చౌరి గారి నాగభూషణం పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రావణ శుక్రవారం, నాగుల పంచమి పండగ సందర్భంగా రంగంపేటలోని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమ పీఠాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పిఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని, ఇతర




బిఆర్ఎస్ నాయకులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీఓ మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ అంజయ్య, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కరెంటు రాజా గౌడ్, కొమ్ముల యాద గౌడ్, ఇంద్రసేనారెడ్డి, నరేందర్ రెడ్డి, చిట్యాల యాదయ్య, గౌరీ శంకర్, ముత్యం ప్రవీణ్ కుమార్, నింగోల చెన్నయ్య, పాంఢ్ర వెంకటేశం, చింతల గారి కృష్ణ, నెల్లి కిష్టయ్య, సంజీవరావు, మల్లేశం, వినోద్ నాయక్, సోమ నర్సింలు, చలం యాదగిరి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామల్లో డిపిఓ ఆకస్మిక తనిఖీలు

**ఆళ్లపల్లి ఆగస్టు 9 నినాదం న్యూస్**




స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజున మండల కేంద్రాన్ని ఆకస్మికంగా డిపిఓ చంద్రమౌళి సందర్శించి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదనంతరం ఆళ్లపల్లి, మర్కోడు, నడిమిగూడెం, పాతూరు గ్రామపంచాయతీలు సందర్శించి ప్రభుత్వం ఆదేశించిన విధంగా స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రైతులు ఉపాధి హామీ ద్వారా ములగ చెట్ల పెంపకంనకు అధిక ప్రాధాన్యత ఉందని రైతుల సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాలలో స్వచ్ఛదనంతో పాటు పచ్చదనం కూడా ఉండాలని రానున్న యువతరానికి భూమి పంపకం జరగకపోయినా ఆక్సిజన్ అందజేసే ఏర్పాటు చేయాలని, ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రముఖ పాత్ర వహించాలని కోరారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగుపరిచి ప్లాస్టిక్ నిషేధించాలని, మొక్కలను పెట్టడమే కాకుండా వాటిని సంరక్షించాలని పంచాయతీ కార్యదర్శులు సూచించారు. నడిమిగూడెం గ్రామ పంచాయతీలోని సీసీ రోడ్డు రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించే ఏర్పాటు చేయాలని ఎంపీఓను ఆదేశించారు. ఎంపీడీవో ధీరావత్ శ్రీను, ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు శిరీష, త్రివేణి, నాగరాజు, అన్వేష్, జబ్బర్, ఉపాధి హామీ సిబ్బంది టీఏలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్రం పట్ల చిత్తశుద్ధి లేదు

**– సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హామీలను నెరవేర్చలేక సబ్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు కాలేశ్వరం జీవధారమని ఒక్క ఎకరం పంట ఎండిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. జల్సాల కోసం మంత్రులు పర్యటనలు చేస్తున్నారని ప్రజల సమస్యలపై కాదని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి అవగాహన లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే 33 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పేరు మాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ,కౌన్సిలర్ భాష , మారిపేద్ది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## పద్మావతి హాస్పిటల్ ఉచిత ఓపి సేవలు ప్రారంభం




**చింతపల్లి ,ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా చ మండలం లోని మాల్ పట్టణ కేంద్రంలో ఉన్న పద్మావతి హాస్పిటల్ నందు ఉచిత ఒపీ సేవలను అందించనున్నట్లు చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాల్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో అనుభవం కలిగిన వైద్యుల చేత ఆగష్టు నెల మొత్తం ఉచిత వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. రక్త పరీక్షలపై 15 శాతం,మందుల పై 10 శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కోదాడలో పటిష్ట బందోబస్తు



**కోదాడ,ఆగస్టు 9 (నినాదం న్యూస్):**

కోదాడ పట్టణంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నుండి నాగార్జునసాగర్ సుంకి శాల ప్రాజెక్టు పరిశీలనకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క లతో కలిసి హెలికాప్టర్లో వెళ్లాల్సి ఉండగా కొద్దిసేపు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి క్యాంపు కార్యాలయంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం చుట్టూ పరిసరాల్లో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బీరన్న కుటుంబానికి అండగా ఉంటా

**- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

**కేసముద్రం ఆగస్టు 9, (నినాదం న్యూస్)**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాజీ పిఎసీఎస్ వైస్ చైర్మన్ అల్లి బీరయ్య అనారోగ్యంతో మృతి చెందగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో బీరయ్య పాత్ర ఎనలేనిది, వారి మరణం బీ అర్ ఎస్ పార్టీకి ఎంతో లోటని పేర్కొన్నారు. బిరయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని శంకర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రమోహన్, జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల తప్పిదాలకు రైతుల అగచాట్లు...

(మొదటిపేజీ తరువాయి..)

వివరాలు తోడవ్వడంతో తొలి, మలి విడత విడుదల చేసిన జాబితాలో చోటు దక్కనిపరిష్కరించడానికి రైతు వేదికల్లో విస్తారణ అదికారుల ద్వారా ధరఖాస్తులు స్వీకరించారే తప్ప వారి సమస్యల పరిష్కారానికి అడుగులు వేసే వాతావరణం అధికారుల్లో కని పించడం లేదు. కాగా, ప్రభుత్వం డిశంబర్ 12, 2018 తరువాత పంట రుణాలు పొంది డిశంబర్ 09, 2023 మధ్యకాలంలో పంట రుణాలు పొందిన కుటుంబాలకు రూ. 2లక్షల లోపు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా రుణం పొందిన తరువాత కొంతమంది రైతులు చనిపోగా తక్షణమే రెవెన్యూ అధికారులు రేషన్కార్డుల నుంచి తొలగింపులు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఫలితంగా రుణమాఫీ జాబితాలో రేషన్కార్డునే ప్రమాణికంగా తీసుకోవడంతో సదరు రైతు కుటుంబానికి రుణమాఫీ నిధులు అందకుండా పోయాయి. దీనికి తోడు కొన్ని బ్యాంకుల్లో పంట రుణాలు పొందిన చిన్న, సన్నకారు రైతులకు తొలి విడత, మలి విడత మంజూరు చేసిన జాబితాలో గల్లంతు కావడంతో బాధిత రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిస్తే తమ లాగింగ్లో నో డాటా ఫండ్ అనే సమాచారం మాత్రమే కనిపిస్తుందని, ఇటువంటి పరిస్థితుల్లో తాము ఏమీ చేయలేమని చేతుల త్తేస్తున్నారనే తప్ప వారి గోడును పరిష్కరించే మార్గం చూపకపోతుండడం పట్ల పలువురు రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి...**

జిల్లాలో అనేక మండలాల్లో నెలకొన్నది. రేషన్కార్డులు లేని చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి వర్ణనాతీతం ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు పంట రుణం మాఫీ చేస్తున్నామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన రూ. 2లక్షలకు పైన రుణాలు ఉన్న కుటుంబాలు తిరిగి చెల్లించాల్సిందేనని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికి రూ. 2లక్షల పైన ఉన్న రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లిస్తేనే మాఫీలో చోటు దక్కుతుందా ..? మాఫీ చేసిన తరువాత పైన ఉన్న నిధులను బ్యాంకులకు చెల్లిస్తేనే వంట రుణాలు రెన్యువల్ చేస్తారా అన్న సందేహాలపై వ్యవసాయ శాఖ అన్నదాతలకు స్పష్టతను ఇవ్వలేక పోతున్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాలో, పట్టదారు పాస్ పుస్తకాల్లో ఏ మాత్రం వ్యత్యాసం ఉన్నా సదరు రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాంకేతిక కారణాలతో రుణమాఫీ జాబితాలో పేర్లు గల్లంతైన రైతులకు ప్రయోజనం కలిగించేలా క్షేత్రస్థాయిలోని వ్యవసాయ అధికారులకు సవరణల లాంగింగ్లను ఇచ్చి అన్నదాతలకు ఉపశమనం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జాతీయ జెండా నిర్మాణానికి విరాళం అందించిన ముస్లిం సోదరులు

**- దేశభక్తిని చాటుకున్న కోదాడ ముస్లిం సోదరులు**



**కోదాడ,ఆగస్టు 9 (నినాదం న్యూస్):**

కోదాడ పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి కోదాడ ముస్లిం సోదరులు శుక్రవారం చిన్న మసీదులో 5000 రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆగస్టు 15న జరిగే ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎవరికి తోచినంత వారు ఇంతటి గొప్ప కార్య క్రమానికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా. మధుసూదన్, జగిని.ప్రసాద్, గుండపునేని. నాగేశ్వరరావు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం చిన్నారులకు వైద్య పరీక్షలు

**చింతపల్లి, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు డాక్టర్ హరిప్రియ, డాక్టర్ దయానంద్ లు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రవళిక, సరోజ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆర్ .పద్మావతి, హెల్పర్ హసీనా, బాలింతలు, గర్భిణీ స్త్రీలు ,చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలి

**– 29వ వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలని 29వ వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వార్డులో మొక్కలు నాటారు. మానవ జీవన మనుగడకు మొక్కలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వసుంధర, జవాన్ వేణు, సరిత, జ్యోతి, సుజాత, నాగలక్ష్మి ,పద్మావతి, పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**కోదాడ,ఆగస్టు 9 (నినాదం న్యూస్):**

గంజాయి అమ్ముతున్న వ్యక్తిని కోదాడ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని మతానగర్‌కు చెందిన బత్తుల సాయికుమార్ అను వ్యక్తి గాంధీ నగర్ కు చెందిన కొత్తపల్లి గోపి వద్ద 25 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని కోదాడ బస్టాండ్ ఎదురుగా ఉన్న గల్లీ నందు అమ్ముతున్నట్లు పక్కా సమాచారం తెలియగా...సాయికుమార్ ను, అతనికి సహకరించిన ముడుసు సైదబాబు ను అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు.పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి 25 గ్రాముల గంజాయిని. ఒక ఆటోను, రెండు సెల్ ఫోన్స్ ను స్వాదీనమ్ చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు. ఇలా ఎవరైనా గంజాయి తాగినా అమ్మినా సదరు వ్యక్తులపై చట్ట రీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారికి సన్మానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భాను నాయక్ ను శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. అధ్యాపకులు నవీన్ కుమార్, చీకూరి కృష్ణ, రవికుమార్ ,కొల్లు శ్రీనివాస్, గణేష్, ప్రదీప్, ఉపేందర్, వెంకటకృష్ణ, నగేష్, పాల్గొన్నారు.



# డెంగ్యూ వ్యాధి నియంత్రణకు పటిష్ట చర్యలు

**జాయింట్ కమిషనర్ రెవిన్యూ వాణిశ్రీ**



**అల్వాల్, ఆగస్టు9(నినాదం న్యూస్)**

క్షేత్రస్థాయిలో డెంగ్యూ వ్యాధిని నియంత్రించడానికి ఎంటమాలజీ సిబ్బంది పలురకాల చర్యలు తీసుకుంటున్నారని జాయింట్ కమిషనర్ రెవెన్యూ వాణిశ్రీ అన్నారు. శుక్రవారం కేంద్ర కార్యాలయపు జాయింట్ కమిషనర్- రెవిన్యూ శ్రీమతి వాణిశ్రీ, అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి అల్వాల్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో డెంగ్యూ వ్యాధి సోకిన ఇంటి పరిసర ప్రాంతాలలో ఎంటమాలజీ సిబ్బంది క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్నార లేదా అని తెలుసుకోవటానికి ఆ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజల వద్ద నుంచి అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. వ్యాధి సోకిన ఇంటి నుండి నాలుగు దిక్కులలో ఉన్న దాదాపు 150 ఇండ్లలో దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించి ఆ ఇండ్ల బయటికి గోడలకు ఏ. సీ.ఎం 5% కెమికల్ న్యాప్సాక్ స్ప్రేయర్ ద్వారా పిచికారి చేశారన్నారు. అదేవిధంగా వ్యాధిగ్రస్తుడి ఇంటి నుండి నలువైపులా ఉన్న 50 ఇండ్ల లోపల పైరిత్రం కెమికల్ ను పవర్ స్ప్రేయర్ ద్వారా పిచికారి చేయించామన్నారు. ఈ విధంగా చేయడం వలన డెంగ్యూ దోమలు చనిపోయి, మరలా ఆదోమ వేరొకరికి కుట్టకుండా ఎంటమాలజీ సిబ్బంది నియంత్రణ చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి ఎస్ఎస్ ప్రభాకర్ , అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ అనిల్ కుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ రాజు, శానిటేషన్ మహేందర్ పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపే మొగ్గు చూపాలి

**- ఎస్సై:ఐలయ్య**



**తుంగతుర్తి,ఆగస్టు9(నినాదం న్యూస్):**

యువత స్వయం ఉపాధి వైపే మొగ్గు చూపాలని ఎస్సై ఐలయ్య అన్నారు.శుక్రవారము మండల కేంద్రానికి చెందిన వంగూరి అంజి యాదవ్ నాగారం సూర్యపేట ప్రధాన రహదారి వెంట నూతనంగా న్యూ హైదరాబాది అమృతుల్య బెల్లం టి సెంటర్ని ప్రారంభించారు.సందర్భంగా ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ యువత ఇతరులపై ఆధారపడకుండా స్వశక్తితో స్వయం ఉపాధిని పెంపొందిం చుకోవడం గర్వించదగ్గ విషయమని స్వయం ఉపాధిని ఏర్పరచుకోవడం వల్ల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్ఐ వెంకట్ రాములు,యలమకంటి సోమయ్య,భయ్యం వెంకన్న,కన్నెబోయిన మల్లేష్,,యాదగిరి,కన్నెబోయిన బద్రి,శ్రవణ్,కత్తుల,వెంకన్న,చిన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిలకు కౌన్సెలింగ్

**- పాల్గొన్న మహబూబాబాద్ రూరల్ సిఐ, కేసముద్రం ఎస్ఐ**



**కేసముద్రం, ఆగస్టు 9, (నినాదం న్యూస్)**

ఇటీవల బయ్యారం మండలంలో వైద్యం వికటించి ఒక బాలుడు మృతి చెందగా, విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న పోలీసులు, నేడు కేసముద్రం మండలములో గ్రామీణ వైద్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయలని, రోగి నీ తదుపరి పెద్ద ఆసుపత్రికి తరలించి సరి అయిన చికిత్స అందేవిందంగా చూసి రోగి ప్రాణాలు నిలబెట్టే విధంగా ఉండాలని కోరారు, రోగి ప్రాణాల పై ఏ మాత్రం అశ్రద్ధ చేసిన సహించేది లేదని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మురళీధర్ రాజ్, మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**

**అల్వాల్, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

పరిసరాల పరిశుభ్రత ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వచ్ఛ ధనము పచ్చదనము కార్యక్రమం చివరి రోజున శివాలయం వద్ద వన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఆల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ వాణిశ్రీ, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ నరసింహారెడ్డి, సూపర్డెంట్ స్వామి, ఆంటమాలజిస్ట్ ఏఈ అనిల్ కుమార్, సూపర్వైజర్ రాజు, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, దయాకర్ గౌడ్, గిరి, పారిశుద్ధ కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



**అల్వాల్, జూలై 9 (నినాదం న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా చివరి రోజు వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మచ్చ బొల్లారం డివిజన్ హెచ్ఎంటి కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు కాలనీ వాసులతో స్థానిక కార్పొ్రేంటర్ రాజ్ జితేంద్రనాథ్, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ వాణిశ్రీ, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి నరసింహారెడ్డి, ఆర్టికల్చర్ అధికారిని ప్రవీణ ,నవీన్, సానిటేషన్ ప్రభాకర్, టిఆర్ఎస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవేందర్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో ఊరంతా పరిశుభ్రం

**భీమదేవరపల్లి ఆగస్టు 09 (నినాదం న్యూస్)**

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామాల్లో డ్రైడే పాటిస్తూ నిల్వ ఉన్న నీటిని తొలగించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ ఆఫీసులో పొడిదినంగా పాటించడంతో పాటు ప్రతి ఇంటిలో డ్రైడేను తప్పకుండా అమలు చేసేలా సూచనలు చేసారు. వైద్య సిబ్బందితో కలిసి దోమల నివారణ చర్యలు, గ్రామీణులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించారు. నాలుగురోజుల ప్రణాళికలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, దేవాలయాలు తదితర ప్రాంతాలలో చెత్త చెదారం తొలగించి పరిశుభ్రపరిచారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే దుష్ప్రభావలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీధులు, బహిరంగ ప్రదేశాలలో ఉన్న చెత్తాచెదారం తొలగించారు. పక్కా ప్రణాళికతో ఊరంగా పరిశుభ్రం చేసామని పంచాయితీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబర్ రేణికుంట్ల పిలిప్, పంచాయితీ సిబ్బంది చిట్యాల వెంకటమ్మ, వీరమ్మ, గ్రామస్తులు యాకుబ్ నద్దునూరి దుర్గయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లు ముస్లిం వ్యతిరేకం రాజ్యాంగ విరుద్ధం

**- ప్రముఖ సీనియర్ నాయకుడు , తొలి తెలంగాణ ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్ : మహమ్మద్ జహీర్ అలీ**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 9(నినాదం న్యూస్)**



పార్లమెంట్లో గురువారం ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు కేవలం ముస్లిం వ్యతిరేకం మాత్రమే కాకుండా ఇది రాజ్యాంగ విరుద్ధమని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకుడు , తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్ చట్టం, వక్ఫ్ భూమి, వక్ఫ్ బోర్డు గురించి, కేంద్రంలోని పాలకులు వక్ఫ్ లో తీసుకొచ్చిన మార్పులు తదితర విషయాలపై జహీర్ అలీ సుధీర్ఘంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఎన్డీఏ భాగస్వామిగా అధిక భాగం అధికారాన్ని కైవాసం చేసుకుని పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ తమకింకా భారీ మెజార్టీ ఉందనే భ్రమ లోనే ఉందని, అందుకే ఇంకా ప్రజా వ్యతిరేక, హిందూ బి ముస్లిం ల పాచికలు వేసే... అలవాటులో భాగం గానే ఈ వక్ఫ్ బిల్లు ను ప్రవేశ పెట్టే దుస్సాహసానికి పాల్పడిందని విమర్శించారు. 1995 వక్ఫ్ చట్టంలో వక్ఫ్ను పునర్ నిర్వించడం, వక్ఫ్ బోర్డుల అధికారాన్ని తగ్గించడం, నిబంధనలను రూపొందించడంలో అధికారం కేంద్రానికి ఇవ్వడం, వక్ఫ్ బోర్డులలో ముస్లి మేతర సభ్యులను చేర్చడం వంటి వాటితో సహా 1995 వక్ఫ్ చట్టంలో భారీ మార్పులను బిల్లు ప్రతిపాదించింది అని వివరించారు. మూడవసారి ప్రజలు మోడీ , మోడీ గ్యారంటీని నమ్మని ప్రజలు తగిన మెజార్టీ ఇవ్వకుండా సంకీర్ణ ప్రభుత్వానికి అవకాశం కల్పించారని అన్నారు . తగిన బుద్ధి చెప్పిన కూడా మోడీ తనకి ఇంకా మెజార్టీ ప్రభుత్వం ఉందని అహంకారంతో పోవడం మంచిది కాదని హితవు పలికారు. గత పది ఏళ్లలో ఏనాడు కూడా ఏ బిల్లు విషయంలో కూడా ఓటమి చవి చూడని మోడీ ఈసారి తనకు లేని మెజార్టీ కారణంగానే బిల్లును కమిటీ ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఏర్పడిన విషయాన్ని గమనించి , ఇకనైనా ప్రజా రంజక విధానాల ద్వారా ప్రజలకు పనికొచ్చే బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించారు. కాగా ఈ వక్ఫ్ సవరణ బిల్లు 2024ను ఈ ముఖ్యమైన అంశాలు దృష్టిలో పెట్టుకొని చదివితే ఇది ముస్లిం వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం, దాంతోపాటు విభజన... అని జహీర్ అలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిమేతరులు కూడా బోర్డులలో చేర్చుకొనే నిబంధన ఏమిటి ? హిందూ కమిటీలో హిందువులు కానీ వారిని కూడా ఈ బిల్లు తీసుకొచ్చిన వారు అనుమతిస్తారా ? అంటూ ప్రశ్నించారు. తమ సంస్థలు నిర్వ హించు కోవడానికి అనుమతించే ఆర్టికల్ 30 యొక్క ప్రత్యక్ష ఉల్లంఘన ఇది. అంతేకాకుండా ఈ బిల్లు ఒక నిర్దిష్ట మత సమూహాన్ని లక్ష్యంగా చేసుకొని రూపొందించారని ఆరోపించారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ,15, 25 సూత్రాలను ఉల్లంఘిస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లును తీసుకొని రావడానికి ఎలాంటి చట్టబద్ధత లేదని దుయ్యబట్టారు. దేశంలోని మొత్తం 18 కోట్ల ముస్లిం మైనార్టీల వక్ఫ్ కోసం దేశ స్థాయిలో ఉద్యమిస్తారని వారికి 100 కోట్ల హిందువులు కూడా అండదండలు గా నిలుస్తారని స్పష్టం చేశారు . అలాగే భవిష్యత్తులో హిందువులకు సంబంధించిన దేవుడు మాన్యాల విషయంలో ప్రస్తుత పాలకులు ఇదేవిధంగా ప్రవర్తిస్తే ముస్లింలు వారికి సపోర్ట్ గా నిలుస్తారని హెచ్చరించారు.

# తహసీల్దార్కు సన్మానం



**చొప్పదండి ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

చొప్పదండి మండల్ రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన తహసీల్దార్ని షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్. శ్రీనివాస్, ఆర్.ఐ. నాగరాజు, ఆర్ఐ 2 త్రిపాల్సింగ్, చొప్పదండి మండలం డీలర్స్ పెసిడెంట్ చీపెల్లి గంగయ్య. మహేశని మాల్లేష్ మ్యాకల రాము. పోలె గట్టయ్య కొక్కుల రామ్మోహన్, విజయ్, చిలుక బాలయ్య,సుజాత, శ్రీరాములన్న,శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసుల హక్కుల పరిరక్షణకై పోరాడుదాం

మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల లత. స్వరూప

**కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 9:నినాదం న్యూస్,**

నాగరిక సమాజానికి దూరంగా ఉండే ఆదివాసుల హక్కుల పరిరక్షణకై పోరాడుదామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల కోసం ప్రత్యేక చట్టాలు తెచ్చిన ఆచరణకు నోచుకోలేదని, ఆదివాసీలమంతా ఏకమై హక్కులను సాధించుకుందామని మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు శ్యామలత, స్వరూప పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ కార్పొరేషన్లో శుక్రవారం మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కొమురంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల లత మాట్లాడుతూ ఆదివాసీల ప్రాంతాల్లో ఇప్పటికి సరైన మౌలిక వసతులు లేవని, పాలకులు అణిచివేత ధోరణినే అనుసరిస్తున్నారని అన్నారు. ఆదివాసీలు సమాజంలో భాగమని, మిగతావారిగానే తమ విశిష్ట జీవన విధానాన్ని, సంస్కృతిని, భాషను ఆచారాలను కొనసాగించే హక్కు ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన గిరిజన బంధును అమలు చేసి గిరిజనుల జీవితాల్లో ఆనందం కల్పించాలని కోరారు. ఆదివాసీలకు నివాసయోగ్యం కల్పించి, ఆరోగ్యంపై దృష్టి సారించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్. యాదగిరి, మోతే రాజేశ్వరి, ఎల్లమ్మ, మల్లీశ్వరి, నర్సింహా, అశోక్, నగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అభయాంజనేయ స్వామి

## విగ్రహ ఆవిష్కరణ




ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ చెన్నారెడ్డి నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన 16 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయాల్లో భయాన్ని పోగొడుతూ ధైర్యాన్ని ఇచ్చే దైవం అభయాంజనేయ స్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, జిహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు ఫెరోజ్, కార్తీక్ గౌడ్, అభయాంజనేయ దేవస్థానం కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో

## సొంటిరెడ్డి పున్నారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం 125 డివిజన్ మల్లారెడ్డి నగర్ కు చెందిన తెలంగాణ స్థాయి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మహదేవపురం కాంగ్రెస్ నేత జగదీశ్వర్ రెడ్డితో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంత రెడ్డి పున్నారెడ్డి హాజరై తెలంగాణ సాయి దంపతులకు శుభాకాంక్షలు, శుభాశీస్సులు అందజేశారు.



# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న సమాజం
- ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి
- చట్టాలను పరిరక్షించడంలో ప్రభుత్వాలు విఫలం
- ఆదివాసి ఉద్యోగులు సంస్కృతి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి ఆగస్టు 9 నినాదం న్యూస్**

ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని తొలుత బస్టాండ్ సెంటర్లో మాజీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి జెండా ఆవిష్కరించగా రైతు వేదిక సమీపంలో కమ్యూనిటీ ప్రాంగణంలో కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. తదనంతరం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు వేదికలో ఆదివాసి అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో... మాజీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య, ఆదివాసి ఉద్యోగులు సాంస్కృతిక సంఘం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ... 1994 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి ఆదివాసి హక్కులను గుర్తించాలని డిక్లరేషన్లో పేర్కొందని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారని అన్నారు. ఆదివాసిల జీవనశైలి వారి అలవాట్లు సాంప్రదాయాలు అన్ని ఎంతో విశిష్టమైనవి అని, వారి సంస్కృతి సాంప్రదాయాలను వారి హక్కులను కాపాడుకోవడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సింది పోయి నీరు గారిచే విధంగా ప్రయత్ని స్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసిలను అడవులు భూమి సహజ వనరులపై హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని, వారి అభివృద్ధికి తోడ్పడితే అదే నిజమైన ఆదివాసి గిరిజన దినోత్సవం అని తెలిపారు. గతంలో గిరిజనేతరులు అగ్రవర్ణ నాయకులు ప్రభుత్వాలు పాలకులు ఆదివాసి హక్కులను కాలరాసారని వారు గుర్తు చేశారు. నిజం నిరంకుశ గుండెల్లో నిప్పుల కుంపటిగ రగిలి... బానిస ప్రజల బతుకుల్లో భరోసా బావుటాగ వెలిగి.. ఆదివాసి గోండు తెగలకై అలుపెరుగని పోరాట ధీరుడై జల్ జంగిల్ జమీన్ హమారా తెలంగాణ గడ్డపై మీ పెత్తనం ఏందిరా అంటూ జాతి విముక్తి నంటూ అడవి తల్లి ఒడిలో తూటాల వేట జల్లెడలో అసువులు బాసిన కొమరం భీమని కొని యాడారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నరసింహారావు, ఆదివాసి నాయకులు కొమరం వెంకటకృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి, కస్తూర్బా హెచ్ఎం పద్మ, ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు సుజాత, మర్కోడు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కొమరం రాంబాబు, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, తాటి బిక్షమయ్య, ఆదివాసి మండల నాయకులు సాంబశివరావు, వాసం శ్రీకాంత్, లక్ష్మయ్య, సతీష్, నరేష్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

గ్రేటర్ హైదరాబాద్, బాలాపూర్ పి.వై.ఎల్

పి.వై.ఎల్ బస్తీబాటలో సంతకాల సేకరణ



**మహేశ్వరం, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

సీజనల్ వ్యాధులు మూలంగా నగర ప్రజలు అల్లాడుతున్నారని, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోలేదని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) నాయకులు అన్నారు. గురువారం సంఘం నాయకులు బస్తీబాటను గ్రేటర్ హైదరాబాద్లో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాపూర్, లెనిన్ నగర్, హుడా కాలనీ, ప్రశాంత్ నగర్, ఏరియాలోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు వారం రోజులకి ఒకసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని, చేసినా చిన్న చిన్న వీధిలలో చేయడం లేదని, అలాగే డెంగ్యూ దోమల నివారణకు యాంటీ లార్వాల్ ఆపరేషన్ పూర్తిస్థాయిలో చేయడం లేదని ప్రజలు ఫిర్యాదు చేశారు. పారిశుద్ధ పనులు సరిగా లేవని, రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకు పోతుందని, మురుగునీరు నిల్వఉన్న ఏరియాలో వాటి నిర్మూలనకి జాగ్రత్తలు వహించడం లేదన్నారు. డెంగ్యూ రాకముందు చర్యలు తీసుకోవాల్సింది కాకుండా, డెంగ్యూ సోకిన ఇళ్లలో పిచ్చికారి చేస్తున్నారన్నారు. అలాగే వాటర్ సరిపోను సప్లై చేయడం లేదు, వచ్చిన వాటర్ కూడా దుర్వాసన వస్తున్నాయని ప్రజలు వాపోయారు. ఎంటమాలజీ సిబ్బంది 2500 మంది ఉన్నా, 15కోట్లు నిధులు కేటాయించినా, వీధులలో పొగగొట్టకపోవడం దుర్మార్గమన పి.వై.ఎల్ నాయకులు అన్నారు. డెంగ్యూ తీవ్రత ఆగస్టు, సెప్టెంబర్ నెలలోనే ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్నా, అధికారులు మాత్రం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం, అప్రమత్తంగా లేకపోవడం శోచనీయమని అన్నారు. పారిశ్యుద్ధ పనులు ,దోమల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని పి.వై.ఎల్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ అధ్యక్ష,కార్యదర్శి కోరేమోల్ల రాకేష్, కొల్లూర్ భీమేష్, సహాయ కార్యదర్శి కొల్లూర్ శంకర్, కోశాధికారి మహేష్, నాయకులు ఆకాష్ ప్రవీణ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం, మనోధైర్యం

తక్కడపల్లి ప్రతిభ

**మహేశ్వరం, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కలుగుతుందని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రముఖ క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ అన్నారు. నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్లోని యంవీయస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 8, 9 తేదీలలో జరుగనున్న కళాశాల స్థాయి క్రీడలు, అథ్లెమా–2024 ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాట్ క్రీడలో అంతర్జాతీయ మెడల్ గ్రహీత, ప్రముఖ క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ హాజరై ప్రారంభించారు.



రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి మహిళలు, పురుష క్రీడాకారులు జట్లుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని మాత్రశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ మెంబర్ యంవీయస్సార్ కళాశాల సాంస్కృతిక కార్యక్రమాల అధ్యక్షురాలు హిరణ్మయి, సభ్యులు సాగరిక, ఉమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ గుంటూరులతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కడపల్లి ప్రతిభ మాట్లాడుతూ యంవీయస్సార్ కళాశాలలో చక్కని సాంకేతిక విద్య, ప్రాంగణ నియామాకాలతో పాటు క్రీడా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. హిరణ్మయి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో సొసైటీ చైర్మెన్ పీవీఆర్ కశ్యప్, సెక్రటరీ డా.కెపీ శ్రీనివాసరావు, సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడానికి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కళాశాలలో అథమా–2024 పేరుతో రెండు రోజులపాటు నిర్వహించే ఆటలలో క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కెట్బాల్, కబడ్డీ, త్రోబాల్ బ్యాడ్మింటన్ లాంటి ఔట్ డోర్ ఆటలు, టేబుల్ టెన్నీస్, చెస్, క్యారమ్స్ లాంటి ఇండోర్ ఆటలు ఉంటాయని అథ్లెమా–2024 కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ప్రముఖ క్రీడాకారుడు ఫీబా లెవెల్–2 సర్టిఫైడ్ కోచ్ పియస్ సంతోష్ పాల్గొని విజేతలకు బహుమతులు బహుకరించ నున్నారన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల హెచ్ ఓడీలు, బోధన, బోధనేతర సిబ్బంది పి.ఆర్.ఓ. జానయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి 5వ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం

### కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం న్యూస్):** కార్యక్రమంలో భాగంగా చివరి రోజున చైర్మన్ రుద్ర రాజు, కౌన్సిలర్ మానుపాటి వేణుగోపాల్ 5వవార్డు లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అలాగే నాలుగో వార్డ్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగే సభలో పాల్గొని చిన్న పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. అలాగే మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు గారు కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ అధికారులు అందరితో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చైర్మన్ రుద్ర రాజు , కౌన్సిలర్ మానుపాటి వేణుగోపాల్ , జేరిపోతుల శ్రీకాంత్ , చింతల సత్యనారాయణ రెడ్డి , గండు రాంబాబు , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రమేష్ రాథోడ్, వార్డు అధికారులు సాయికిషోర్, శరత్ కుమార్, రాజు, అశోక్ కుమార్, ఎన్ఏఎం లు, ఆర్పిలు, ఆశాకార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా వినూత్నన మంత్స్ కార్నివల్



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం న్యూస్):** విద్యార్థులకు అన్ని అంశాల పట్ల అవగాహన ఉండాలని తద్వారా వివిధ వాటిపట్ల అవగాహన పెరగడమే కాకుండి వివిధ అంశాల పట్ల విస్తృత్తంగా జ్ఞానం వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో వినూత్నంగా సృజనాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ మంత్స్ కార్నివల్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతి ధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలనే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాన్ని చాలా వినూత్నం గా మరియు ఆలోచింపచేసే విధంగా నిర్వహించబడిందని చెప్పారు. వివిధ విభాగాలుగా చేసి వివిధ విద్యార్థులకు వివరాలను తెలియజేయడం జరిగిందని చెప్పారు. ప్రత్యేకంగా రైతేరాజు, వైద్య రంగం, రాఖీ పౌర్ణమి, గణేశ్ చతుర్థి, నాగుల పంచమి, దసరా, దీపావళి, నూతన సంవత్సర వేడుకలు, క్రిస్టమస్, వనమహోత్సవం మొదలగు కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. తెలంగాణ రాష్ట్ర పండగైన బతుకమ్మను చాలా ఆకర్షణీయంగా అలంకరించారు. వివిధ విభాగాల ప్రదర్శలను తిలికించిన తల్లితండ్రులు చాలా ఆనందం వ్యక్తం చేశారు విద్యార్థుల్లో కొత్తదనం తీసుకువస్తూన్న పాఠశాల యాజమాన్యనాన్ని ప్రత్యేకంగా అభినందిచారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వే నం.467లో పోలీస్ కిష్టయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

### తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన బోళ్ల స్వామి

**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న సర్వే నం.467లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించారని, ఆ భూమిని సర్కారు స్వాధీనంలోకి తీసుకోవాలని ప్రజాశివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోళ్ల స్వామి ముదిరాజ్ కోరారు. 2018లో సదరు సర్వేనం.లోని భూమిని ప్రభుత్వ భూమిగా చూపించారని గుర్తుచేశారు. ఆ 9 గుంటల భూమిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ ఆఫీసు కానీ పార్క్ కానీ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ అమరవీరుల చౌక్ గా పిలవబడే సదరు ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుడైన పోలీస్ కిష్టన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు స్వామి శుక్రవారం జమ్మికుంట తహశీల్దారు జి.రమేశ్ బాబుకు వినతి పత్రం సమర్పించారు.

# కబ్జా భూమిపై సర్వేకు కదిలిన అధికార యంత్రాంగం

- సర్వేను అడ్డుకున్న కొంతమంది వ్యక్తులు
- అడ్డుకున్న వ్యక్తులపై అధికారులు సీరియస్
- పది రోజుల్లో సర్వే చేస్తాం. రెండు రోజుల్లో నోటీసులు పంపిస్తాం
- వార్తలు రాసిన జర్నలిస్టులపై బూతు పురాణం



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 467 లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించిన సంఘటనపై కదిలిన అధికార యంత్రాంగం. శుక్రవారం జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు ఆధ్వర్యంలో డివిజన్ డిఐ ఫయాక్ అలీ జమ్మికుంట సర్వేయర్ మనోజ్ తో పాటు పలువురు సిబ్బంది స్థలాన్ని సర్వే చేయడానికి వెళ్లారు. గత కొద్దిరోజులుగా వివిధ దినపత్రికల్లో వస్తున్న వార్తలతో పాటు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుర్రపు మహేందర్ గౌడ్ తహసిల్దార్ కు ఈ స్థలంపై ఫిర్యాదు చేయగా స్పందించిన తహసిల్దార్ స్థలాన్ని సర్వే చేయడానికి శుక్రవారం ప్రయత్నం చేయగా కొంతమంది ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీనితో అధికారులు వారిపై సీరియస్ అయ్యారు. అధికారుల విధులకు ఆటంకం కలిగించవద్దని మీకేమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అధికారులు వారికి తెలిపారు. ఈ స్థలం విషయంలో మధ్యవర్తిత్వం వహిస్తున్న కొంతమంది వ్యక్తులు తాహసిల్దార్ ను కలసి10 రోజుల సమయం ఇవ్వండి స్థలం యజమాని వస్తారు అని అడగగా స్పందించిన తహసిల్దార్ పది రోజుల సమయం ఇచ్చారు. రెండు రోజుల్లో స్థల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని తహసిల్దార్ తెలిపారు.

**రోజుకో మలుపు తిరుగుతున్న భూ వివాదం....** సర్వేనెంబర్ 467 ప్రభుత్వ భూమి కాగా సర్వేనెంబర్ 654 పట్టా స్థలం ఈ రెండు పక్క పక్కనే ఉండగా వీటిపై గత కొద్ది రోజులుగా స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్వేనెంబర్ 467 ప్రభుత్వ భూమిలో అప్పటి మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి వడ్డెర కులస్తుల కొరకు కమ్యూనిటీ హాలు, పోచమ్మ తల్లి ఆలయం కొరకు స్థలం కేటాయించి శంకుస్థాపన చేశారని స్థానికులు తెలుపుతున్నారు. ఈ స్థలం నాదే అంటూ పట్టణానికి చెందిన ఎండి హుస్సేన్ అనే వ్యక్తి కోర్టులో కేసు వేసి ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్థలం కోర్టు వివాదంలో ఉండగా గత నెల రోజుల క్రితం వడ్డెర కులస్తులు అలాగే ఇంకొక వర్గానికి చెందినవారు ప్రహరీ గోడ నిర్మించుకోవడం చర్చనీయాంశంగా మారింది. కోర్టు కేసులో ఉన్న స్థలంలో ప్రహరీ గోడ నిర్మించుకోవడానికి ఇంటి నెంబర్ ఇచ్చి సహకరించిన అధికారుల తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బూతు పురాణం....** గత కొద్ది రోజులుగా భూ కబ్జాపై వరుస కథనాలు అందిస్తున్న జర్నలిస్టులపై ఒక వర్గం వారు శుక్రవారం తహసిల్దార్ ఉండగానే బూతు పురాణం మొదలుపెట్టారు. ఈ స్థల యజమానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న ఇద్దరు వ్యక్తులు అభం శుభం తెలియని వడ్డరి కులస్తులను రెచ్చగొట్టి జర్నలిస్టులపైకి ఉసిగొల్పడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వార్త కథనాలు రాసే జర్నలిస్టులను అసభ్య పదజాలంతో కొంతమంది దూషించడం సరైన పద్ధతి కాదని నిజాలు రాసే జర్నలిస్టులను తిట్టడం హేయమైన చర్య అని స్థానికులు అభిప్రాయపడ్డారు.

**కరీంనగర్ సీపీకి ఫిర్యాదు చేసిన సోషల్ వర్కర్...** ఇదే స్థలంపై రెండు రోజుల క్రితం జమ్మికుంట తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టణానికి చెందిన సోషల్ వర్కర్ గుర్రపు మహేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్బర్ హుస్సేన్ లపై కొంతమంది సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు గురి చేస్తున్నారని అంతేకాకుండా మా ఇంటి చుట్టు అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నారని మాకు ఆ స్థల యజమాని నుండి రానా భయం ఉందని శుక్రవారం కరీంనగర్ సిపి కి ఫిర్యాదు చేసినట్లు మహేందర్ గౌడ్ అక్బర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇంత జరిగిన అధికారులు ఏం చేస్తున్నారు....** పట్టణ నడిబొట్టున గత నెల రోజుల నుండి జరుగుతున్న ఈ తతంగంపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చీమ చిటుకు మన్న ఉన్నత అధికారులకు చేరవేసే నిఘావర్గాలు ఎందుకు స్పందించడం లేదు అనేది స్థానికంగా చర్చ జరుగుతుంది. చివరకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లా పని చేసే జర్నలిస్టులకు కూడా భద్రత లేకుండా పోతుంది.

## బ్రిటిష్ పాలనను అంత మొందించెందుకే క్విట్ ఇండియా ఉద్యమం

### కవ్వంపల్లి సత్యనారాయణ, డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం న్యూస్):**డీసీసీ కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవం హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిషు పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1942 లో మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం. ఈ ఉద్యమంలో ఆనాటి ఎంతో మంది గొప్ప నాయకులు పౌరులు పాల్గొని స్వాతంత్ర ఉద్యమానికి పునాది వేయడం జరిగింది. ఈ ఉద్యమంలో మహాత్మా గాంధీ తన ప్రసంగంలో డూ ఆర్ డై అని పిలుపు నివ్వడం జరిగింది క్విట్ ఇండియా ఉద్యమ చరిత్రను నేటికీ ఈ దేశ ప్రజలు గుర్తించడం వెనక కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్ర ఉందని, ఈ సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి క్విట్ ఇండియా దినోత్సవంలో పాల్గొన్న త్యాగ వీరులను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, నాయకులు మాచర్ల ప్రసాద్, మల్యాల సుజిత్ కుమార్, కల్వల రామ్ చందర్, ముస్తాక్ అహ్మద్, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మడుపు మోహన్, విక్టర్, లింగంపల్లి బాబు, హైమాద్ అలీ, కుర్రపోచయ్య, వెన్నం రజిత రెడ్డి, దన్నసింగ్, కామ్రెడ్డి రాంరెడ్డి, వంగల విద్యా సాగర్, మాలోతు మహాలక్ష్మి ,హస్తపురం తిరుమల, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, హస్తపురం రమేష్ , పోరండ్ల రమేష్, కుంభాల రాజ్ కుమార్, అజీమ్, షబానా మహమ్మద్, షహిన్షా, నెల్లి నరేష్ ,పెద్ది గారి తిరుపతి, రాచర్ల పద్మ ,హనీఫ్, కొట్టే కోల ప్రభాకర్, గంగుల దిలీప్ కుమార్, మంద మహేష్, లైక్, చోటు, కలీం, శిల్పా, జొన్నల రమేష్, చింతల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం న్యూస్)** భగవతి పద్మావతి అమ్మవారి జన్మదినం సందర్భంగా కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పాత గ్రేన్ మార్కెట్ కల్కి ఆలయంలో 9 మంది పేద గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందిరానగర్-శాలపల్లి మాజీ సర్పంచ్ కె.శారద, కౌన్సిలర్ పొనగంటి శ్రీలత హాజరయ్యారు. అనంతరం కల్కి సేవా సమితి వారు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలకు మొక్కలు పంపిణీ చేశారు. బ్లాక్ బోర్డులు, పలకలు, విద్యార్థులకు అవసరమయ్యే టవల్స్ అందజేశారు.

## కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం న్యూస్)** : భగవతి పద్మావతి అమ్మవారి జన్మదినం సందర్భంగా కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పాత గ్రేన్ మార్కెట్ కల్కి ఆలయంలో 9 మంది పేద గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందిరానగర్-శాలపల్లి మాజీ సర్పంచ్ కె.శారద, కౌన్సిలర్ పొనగంటి శ్రీలత హాజరయ్యారు. అనంతరం కల్కి సేవా సమితి వారు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలకు మొక్కలు పంపిణీ చేశారు. బ్లాక్ బోర్డులు, పలకలు, విద్యార్థులకు అవసరమయ్యే టవల్స్ అందజేశారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం న్యూస్):**యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ 1968 లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు అనుబంధంగా ఆవిర్భవించిందని కాంగ్రెస్ పార్టీకి యువత వెన్నెముకగా యూత్ కాంగ్రెస్ ద్వారా ఎల్లప్పుడూ ఉంటారని అన్నారు. నాకు కూడా యూత్ కాంగ్రెస్ ద్వారానే గుర్తింపు వచ్చిందని యూత్ కాంగ్రెస్ లో దశాబ్ద కాలంపాటు వివిధ హోదాలలో పని చేశానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగర కాంగ్రెస్ ఆవరణలో చెట్టు నాటారు.ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సందీప్, జాఫర్, కృపాసాగర్,శరణ్య గౌడ్,పూర్ణ చందర్, నజీర్, సుమంత్ షబానా మహమ్మద్, జీడి రమేష్,కీర్తి కుమార్, మీరాజ్, షేహెన్షా, అష్రఫ్, మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

### పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల, ఆగష్టు 09(నినాదం న్యూస్):** నాగుల పంచమి వేడుకలను శుక్రవారం నాడు మహిళలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.జిల్లా కేంద్రంలోని నాగుల పంచమి వేడుకలను శుక్రవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు.శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి నాగదేవత ప్రతిమకు భక్తి శ్రద్ధలతో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆవు పాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గాదాసు రాజేందర్ ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ ,అంజన్న తదితులున్నారు.

# నగరపాలక సంస్థ ఆద్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం

### ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటిని కలేక్టర్ పమేలా సత్పతి, మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం న్యూస్):** మనిషి మనుగడకు ప్రాణాధారమే పచ్చని చెట్లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కరీంనగర్ లో విజయవంతంగా సాగింది. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో వన మహోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని... సిరిసిల్ల బైపాస్ రోడ్డులో గల నగరపాలక సంస్థ బ్లాక్ 6 లో కార్పేరేటర్లు, అధికారులు, విద్యార్థులు, మెప్మా సీవో లు, ఆర్పీలతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం గతంలో హరితహారం లో నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం, రాశివనాలను సందర్శించారు. అర్బన్ పట్టణ ప్రకృతి వనంలో పర్యటించి నగరపాలక సంస్థ ఏపుగా పెచ్చిన చెట్లను పచ్చదనాన్ని ఆశ్వాదించారు. మరో వైపు కరీంనగర్ లోని అటవి శాఖ ఆద్వర్యంలో నిర్వాహణ చేస్తున్న జింకల పార్కును కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శిం చారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఫారెస్టు అధికారులు సిబ్బంది తొ కలిసి వన మహోత్సవం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జింకల పార్కులో కలెక్టర్, మేయర్ మొక్కలు నాటి నీరు పోశారు. పార్కును సంధర్శించి జింకలతో పాటు వివిద వన్యప్రాణులను చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ప్రకృతి వనాలను చూస్తే ఆనందం వేస్తుందన్నారు.కరీంనగర్ పచ్చగా మారడానికి ముఖ్య కారణం మా అధికార సిబ్బంది పనితనమే అని అభినందించారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో కార్పోరేటర్లు, అధికారులు సిబ్బంది, అటవీశాఖ అధికారులు సిబ్బంది, మెప్మా సీవో, ఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మళ్లీ విషాదం

### - ఓ విద్యార్థి మృతి, ఇద్దరికీ అస్వస్థత.. - 15 రోజులలో రెండో సంఘటన - భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు





**కోరుట్ల, ఆగస్టు 09 (నినాదం న్యూస్):** మెట్పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాల లో మరోసారి విషాదం చోటు చేసుకుంది. పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురికాగా అనిరుద్ అనే విద్యార్థి జగిత్యాల ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందగా, మోక్షిత్ అనే విద్యార్థిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా, హేమంత్ యాదవ్ అని విద్యార్థి మెట్పల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అర్ధరాత్రి అనిరుద్ కడుపునొస్తుందని ఆకలవుతుందని తోటి విద్యార్థులకు చెప్పగా వారు, వారి వద్ద ఉన్న దానిమ్మ పండు ఇవ్వడంతో తిని పడుకున్నాడు. మళ్లీ తెల్లవారుజామున కడుపునొస్తుందని చెప్పడంతో అక్కడే డ్యూటీలో ఉన్న పీఈటి అనిరుద్ ని మెట్పల్లి ఆసుపత్రికి తరలించగా సీరియస్ ఉండడంతో ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ సూచన మేరకు జగిత్యాలకు తరలించారు. జగిత్యాలకు తీసుకెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో అనిరుద్ మృతి చెందినట్లుగా ఉపాధ్యాయులు తెలిపారు. తెల్లవారిన తర్వాత అదే రూముకు చెందిన మోక్షిత్ అనే మరో విద్యార్థి కూడా కడుపునొప్పితో బాధ పడుతుండడంతో ఉపాధ్యాయులు మెట్పల్లి ఆస్పత్రికి తరలించారు. మోక్షిత్ పరిస్థితి సీరియస్ గా ఉండడంతో డాక్టర్ల సలహాలతో నిజామాబాద్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉదయం పాఠశాలలో ప్రార్థన సమయంలో హేమంత్ యాదవ్ అనే విద్యార్థి కింద పడిపోవడంతో వెంటనే ఆ విద్యార్థిని కూడా మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒక్కసారిగా ఒకరి వెనుక ఒకరు అస్వస్థకు గురి కావడంతో బెంబేలెత్తిన ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు విషయం చేరవేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన అనిరుద్ మృతి చెందిన వార్త తెలియగానే పాఠశాలలో విద్యార్థులు షాక్ తిని భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ గురుకుల పాఠశాలను సందర్శించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వచ్చి వివరాలు సేకరించారు. పాఠశాలలో అసలు ఏం జరిగిందో తెలియదు గానీ వరుసగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి కావడం తోటి విద్యార్థులు మృతి చెందడం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆందోళన గురిచేస్తుంది. గత పది రోజుల క్రితం ఇదే గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర అస్వస్థత గురై ఒక విద్యార్థి మృతి చెందగా, మెరుగైన చికిత్స కోసం ఇద్దరు విద్యార్థులను హైదరాబాద్ తరలించి చికిత్స అందించారు. మళ్లీ ఈరోజు ఈ విధంగా మళ్లీ ముగ్గురు విద్యార్థులు స్వస్థత గురై ఒకరు మృతి చెంది ఇద్దరు చికిత్స పొందుతుండడంతో ఈ పాఠశాలలో అసలు ఏం జరుగుతుందన్న అయోమయం, టెన్షన్ ఏర్పడింది. సంఘటన విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాఠశాలను సందర్శించి ఇప్పటికీ ఒక సంఘటన జరిగిన పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వహించడం పై అసనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పాఠశాలలో పాములు సంచరించి పిల్లలను కాటేస్తున్నాయని ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమని డాక్టర్ సంజయ్ విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరు లక్ష్మణ్ పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. వరుసగా జరుగుతున్న సంఘటనలపై విచారణ చేయాలని అడిషనల్ కలెక్టర్ రాంబాబును ఆదేశించారు. అలాగే అసంతృప్తిగా ఉన్న భవనం చేయడానికి, పాఠశాలలో విద్యార్థులకు అయినా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి నివేదిక తయారు చేయాలని అడిషనల్ కలెక్టర్లకు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల నుండి రాగానే కలిసి పెద్దపూర్ రెసిడెన్షియల్ స్కూలుకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. వరుసగా జరిగిన సంఘటనలతో భయాందోళనకు గురైన విద్యార్థులకు అధికారులు సెలవులు ప్రకటించి విద్యార్థులను పంపించారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట ఆగస్టు 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్ కేక్ కట్ చేసి స్వీట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని అనేకమంది యువత అంతా కూడా యూత్ కాంగ్రెస్ చేసినటువంటి ఉద్యమంలో అనేక మంది మహానేతలు ఎందరో తయారై దేశానికి అందించిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా దేశానికి సేవ చేసిన సుభాష్ చంద్రబోస్ ,భగత్ సింగ్ దేశ సేవలో అనేక మందిని అందించిన యూత్ కాంగ్రెస్ లో నేడు మేము పనిచేయడం చాలా గర్వాంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత పైన తీసుకున్నటువంటి నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు పరచడంలో యూత్ కాంగ్రెస్ ముందు ఉంటుందని అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా వారు ఏ విధంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో దిశా నిర్దేశం సూచించినటువంటి ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని మాట ఇస్తే మాట తప్పని కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గం కార్యనిర్వహక



అధ్యక్షులు సజ్జద్ మొహమ్మద్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్, కల్లపల్లి వినోద్ , పర్లపల్లి నాగరాజు , రోమాల రాజ్ కుమార్, జపానియా , శ్యామ్ ,వోల్లాల రాజేష్ , గొడుగు మానస, గాలిబు నరేష్ , పంజాల అజయ్, ఫయాజ్ మహమ్మద్, సాగర్, సోహెల్ , అరుణ్ , దాసరపు రాకేష్ , రామకృష్ణ, వెంకటేష్, మోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వడ్లూరి అరుణ్ , సల్లు బాబా, అంజి , పెద్ది శివ, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు పోయిన బాధకు అనారోగ్యంతోడు

- నాలుగు రోజుల్లో భార్య భర్తలు మృతి
- రామన్నపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఇంట్లో విషాదం
- ఒంటరైన చిన్న కుమారుడు మౌర్య
- రామన్నపేటలో విషాదం





**మల్యాల ,ఆగస్టు 8 (నినాదం న్యూస్)** గత నాలుగు దశాబ్దాలుగా గ్రామం తో పాటు మండలంలో వెలుగు వెలిగిన కుటుంబం సేవే పరమావధిగా మండలంలోని ప్రజలలో తలలో నాలుకగా ఉన్న వ్యక్తి అతనికి తోడుగా ఎల్లప్పుడూ అండగా ఉన్న అతని భార్య ఇద్దరు కుమారులు కుటుంబంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆనందంగా సాగుతున్న కుటుంబంపై విధి కన్నెర్ర చేసింది. విధి ఆడిన వింత నాటకంలో నాలుగు నెలల క్రితం పెద్ద కుమారున్ని కోల్పోయిన రామన్నపేట మాజీ సర్పంచ్ వకులాభరణం శ్రీనివాస్ – అరుణ దంపతులు కుమారుడు తమను వదిలి తిరిగిరాని లోకాలకు పోయాడనే బెంగ దానికి తోడు అనారోగ్యం కుమారుడు మరణించిన నాటి నుండి ఆరోగ్యంపై అనాసక్తి వేరసి నాలుగు రోజుల క్రితం రామన్నపేట మాజీ సర్పంచ్ వకుళాభరణం శ్రీనివాస్ మృతి చెందగా కొడుకు అకాల మరణం పాలై ఆ బాధ నుండి ఇంకా కోలుకోలేని ఆ తల్లి కి భర్త కూడా దూరం అవడం భరించలేకపోయింది. ఆ బాధతో గురువారం శ్రీనివాస్ సతీమణి రామన్నపేట మాజీ సర్పంచ్ వకులాభరణం అరుణ అనారోగ్య కారణాలతో మృత్యువాత పడింది. దీంతో అన్నను, తల్లిదండ్రులను కోల్పోయిన శ్రీనివాస్–అరుణల చిన్న కుమారుడు మౌర్య ఒంటరి అవగా నాలుగు రోజుల వ్యవధిలో రామన్నపేట గ్రామానికి సర్పంచులుగా పనిచేసిన భార్యాభర్తలు ఇరువురు మరణించడం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సుదీర్ఘ కాలం పాటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కొనసాగిన వకుళాభరణం శ్రీనివాస్ దంపతులు ఇరువురు సర్పంచ్ గా ఎంపీటీసీగా ఎన్నికల్లో గెలిచారు. శ్రీనివాస్ మండల స్థాయిలో ప్రజలకు సుపరిచితుడు కావడంతో పాటు ఆయన మండలంలో పార్టీలకు అతీతంగా అనేకమందితో ఆప్యాయంగా ఉండేవాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ భార్య అరుణ అంత్యక్రియలో రామన్నపేట ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది వచ్చి ఆమెకు కడసారి వీడ్కోలు పలికారు. ఈ అంత్యక్రియలో పోతారం సింగిల్ విండో చైర్మన్ అయిల్నేని సాగర్ రావు తో పాటు మండలంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# ఎస్ టి యు మండల అధ్యక్షుడిగా మీసాల నరసింహరావు నియామకం



**గరిడేపల్లి ఆగస్టు 09( నినాదం):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మీసాల నరసింహరావుని నియమించిన జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు. ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్న గౌర్రె నాగరాజు ని కొనసాగుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎంతో అనుభవం ఉన్న నరసింహా రావు అనుభవం, అంకితభావం కలిగిన నరసింహారావు అని అధ్యక్షులుగా నియమించడం పట్ల గౌర్రె నాగరాజు,కోటగిరి శివయ్య, సివి రావు,బూర వెంకటేశ్వర్లు, గోవింద్ నాయక్, భూక్య రమేష్, రామిశెట్టి లక్ష్మయ్య, వీరస్వామి, కోట రంగయ్య, గోవిందయ్య, పిట్టల నాగేశ్వరరావు, బెజవాడ శ్రీనివాస్, విజయ కుమారి, శశికళ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆలయంకు విరాళం..

**మంథని ఆగస్టు9 (నినాదం న్యూస్)** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ ఆలయంకు తీర్తాల స్వామి దేవక్క దంపతులు విరాళం అందజేశారు. శుక్రవారం ఆలయం వద్ద కమిటీ సభ్యులకు రూ. 41,516 విరాళంతో పాటు 12,516 పుస్తె మట్టెలకు ఇవ్వడం జరిగింది. గుడికి విరాళం అందజేసిన దంపతులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు ఎల్లేంకి సంతోష్, తీర్తాల లక్ష్మయ్య, పెట్టం నారాయణ, అల్లం కుమారస్వామి, గంగాధర్, బగ్గని శ్రీనివాస్, పర్శ ఓదెలు, బండారి సుధాకర్, ఉగ్గే మొగిలి, అల్లం లక్ష్మి రాజం, రాజసమ్మయ్య తదితరులు ఉన్నారు.

# గొర్రెల మంద పై ఊర కుక్కల దాడి...

**సుల్తానాబాద్, ఆగస్ట్ 09 (నినాదం న్యూస్):** గొర్రెల మంద పై ఊర కుక్కల దాడి చేసిన సంఘ టన సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రా మంలోని గొల్లపల్లి లో జరిగింది.దీంతో పెంట పో చాలు 5 గోర్ల,అమర గొండా బెరయ్య 10 గొర్రె లు,కత్తెర్ల కనకయ్య మూడు గొర్రెలు,జంగ రాజ య్య రెండు గొర్రెలు మృతి చెందాయి. సంఘట న స్థలాన్ని కాంగ్రెస్ నాయ కుడు గోస్కుల సద య్య సందర్శించారు.ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ గ్రామంలో ఊర కుక్కలు విచ్చల విడిగా గుంపులు గుంపులు తిరుగుతూ పిల్లల ను,పెద్దలను భయభ్రాంతులను గురిచేస్తున్నా యని అన్నారు.గొర్రెలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరా రు.అదేవిధంగా కుక్కలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి కి వి న్నవించారు.

# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు తీర్చాల్సిందే

## పాత్రికేయులకు సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాలు




**జగిత్యాల, ఆగష్టు 09(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలో పాత్రికేయులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు హాజరై మాట్లాడు తూ పాత్రికేయులు చేపడుతున్న నిరసన కార్యక్రమాలు న్యాయమైన కోరికలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా రావాల్సిన హక్కు లేని పాత్రికే యులకు ఇళ్లస్థలాలు సమకూర్చడం ప్రభుత్వ బాధ్యత అని పలువురు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. పాత్రికేయుల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరిం చకపోతే జర్నలిస్టుల పక్షాన ఎంతవరకైనా పోరాటం చేస్తామని పలువురు ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మహేందర్,రాజమౌళి, శ్రీనివాస్,సాగర్, శ్రీనివాస్, సంఘ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సామ నారాయణ రెడ్డి, అక్కినపల్లి కాశీనాథం, ఓరుగంటి భార్గవ్, రైతు సంఘం నాయకులు వేముల విక్రం రెడ్డి షేర్ల మహేందర్, లక్ష్మీనారాయణ, కమలాకర్ రావు, కరుణాకర్, సతీశ్, వి హెచ్ పి, హిందు వాహిని, వేముల సంతోశ్, ఎంఐఎం నాయకులు ఎండి యూనిస్, నదీమ్ హాజరై సంఘీభావం తెలిపారు. దీక్ష శిబిరంలో ఎల్లాల రాజేందర్ రెడ్డి, బద్దం నారాయణరెడ్డి, సిరిసిల్ల వేణు, గోపాల్, కదార్ల రంజిత్, నీరటి గంగాధర్, సాదుల రవి, మ్యాదరి నరహరి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి, నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో టి. యు.డబ్ల్యూ.జె,జిల్లా అధ్యక్షులు చిటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ ప్రదీప్ కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగుల గోపాల చారి, ప్రింట్ లతోపాటు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయిలు పాల్గొన్నారు.

# బోమ్మకల్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం న్యూస్):** బోమ్మకల్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా గ్రామానికి చెందిన సామజిక కార్యకర్త మిడిదొడ్డి కపిల్ మాధవ 300 ల పూల మొక్కలను గ్రామ పంచాయతికి అందచేయగా, ఆ మొక్కలను గ్రామ ప్రజలకు పంపిణీ చేసిన రూరల్ మండల ఏం ఆర్ ఓ సి ఎచ్ . రాజు ,ఆర్ ఐ వాస్తవిక్ , కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ చెట్ల పంపిణీ అనంతరం డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఏం ఆర్ ఓ .రాజు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో బాధ్యత పెంపొందించడానికి ఎన్నికలు



**మల్యాల ,ఆగస్టు 8 (నినాదం న్యూస్)** విద్యార్థి దశ ఉండే పిల్లలకు వారి విధుల పట్ల అవగాహన కల్పించి, బాధ్యతలను నిర్వర్తించే విధానాలు తెలియపరచేందుకే పాఠశాల స్థాయిలో ఎన్నికల నిర్వహిస్తున్నామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్యాల ఎక్స్ రోడ్ వద్ద గల ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు, ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ ఎన్ ఎస్ వి పాఠశాల ప్రాంగణంలో వివిధ విభాగాల కెప్టెన్, వైస్ కెప్టెన్ విభాగాలకు ఎన్నికలు నిర్వహించి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించమ న్నారు. ఈ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం వలన విద్యార్థులకు ప్రాథమిక దశనుండే నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడంతో పాటు ప్రజాస్వామ్య విలువలపై పిల్లలకు అవగాహన పూర్తిస్థా యిలో కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు వేరువే రుగా ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కృషి, పట్టుదల, అంకితభావంతోనే

## ఇలాంటి విజయాలు సాధ్యం!

**ఆరు ఉద్యోగాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ కూతుర్ని అభినందించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 09(నినాదం న్యూస్):** ఒక సంవత్సరంలో ఆరు ఉద్యోగాలు సాధించిన ఏ. ఆర్, హెడ్ కానిస్టేబుల్ సర్దార్ సింగ్ గారి కూతురైన నికిత ను శుక్రవారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు అభినందించారు. నికిత ఇటీవల పరీక్షలు నిర్వహించిన గురుకుల విద్యాలయాలకు సంబంధించి టి.జి.టి, పి.జి.టి, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ మరియు టీజీపీఎస్సీ నిర్వహించిన జూనియర్ కాలేజ్ లెక్చరర్,గ్రూప్-4 పరీక్షలలో ఉద్యోగం సాదించారు. ప్రస్తుతం నికిత గురుకుల డిగ్రీ కాలేజ్ లో ఉద్యోగంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సంవత్సరంలో ఆరు ఉద్యోగాలు సాధించడం అనేది చాలా గొప్ప విషయం అని దానికి నిషితమైన కృషి, పట్టుదల అంకితభావం ఉంటేనే ఇలాంటి విజయాలు సాధించడం వీలవుతుందని తెలియజేశారు. అదేవిధంగా హెడ్ కానిస్టేబుల్ సర్దార్ సింగ్ గారిని అభినందిస్తూ, పిల్లల యొక్క ప్రతిభను గుర్తించి వారి చదువును , చదువుతోపాటు వారికి నైపుణ్యం గల వివిధ రంగాలలో వారు రాణించేలా ప్రోత్సహించాలని ఎస్పి గారు తెలియజేశారు. యూపీఎస్సీ, గ్రూప్1 లాంటి పరీక్షల్లో కూడా విజయం సాధించాలని, అదేవిధంగా జీవితంలో మరిన్ని విజయాలు సాధించి గొప్ప స్థానంలో నిలవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఆర్ ఐ అడ్మిన్ పెద్దయ్య, సర్దార్ సింగ్ గారి కుటుంబ సభ్యులు భార్య సంధ్య, కుమారుడు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్**



**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):** నేటి ఆధునిక కాలంలో పర్యావరణం సమతు ల్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ రక్షణకై కృషి చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ పిలుపునిచ్చారు.శుక్రవారం తాళ్లగురిజాల గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మండల పరిషత్ ప్రత్యేక అధికారి సిహెచ్ దుర్గ ప్రసాద్,ఎంపిడిఓ మహేందర్‌లు గ్రామంలో మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ రక్షణ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే భావితరాల అభ్యున్నతికి మొక్కల వలననే మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు డాకూరి సురేష్, శ్యాం, ఎపిఓ డేవిడ్, క్లస్టర్ అధికారి రాజ్ కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గం అధికార ప్రతినిధి బత్తుల రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగతి సత్తన్న, నాయకులు వెంబడి సురేష్,వంగ రామన్న, గుమ్మడి నర్సయ్య,తోట నరేష్, జంగపల్లి కిష్టయ్య,గొట్టిపర్తి చంద్ర గౌడ్, వంగ శ్రీనివాస్,రంగు అంజన్న, మోటపోతుల శ్రీనివాస్, బాల నామదేవ్, జోసెఫ్ రాజు, మేడి రాజశేఖర్, వెంకటేష్, సాయి కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపైనే పశువుల మకాం

**మూగజీవుల పోషణ మరిచిన యజమానులు - పెరుగుతున్న ప్రమాదాలు - పెద్దపల్లిలో కబ్జాకు గురైన గోశాల భూమి**




**పెద్దపల్లి ప్రతినిధి, పెద్దపల్లి రూరల్, ఆగస్టు 09(నినాదం) :** పెద్దపల్లి జిల్లాలో పశువులు రహదారులపైనే మకాం వేస్తున్నాయి. యజమానులు పోషణ బాధ్యతలు విస్మరించడంతో ఈ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. రహదారులపైనే తిష్ట వేస్తున్న పశువుల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, గోదావరి ఖని, తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారులు పశువుల సంతానం తలపిస్తున్నాయి. ఏదైనా వాహనం ఢీకొని పశువులు గాయపడినప్పుడో, మృతి చెందినప్పుడు మాత్రమే వాటి పోషకులు అక్కడకు చేరి గగ్గోలు పెడుతున్నారు తప్ప మిగతా రోజుల్లో తమకేమీ పట్టనట్లుగా ఉంటున్నారు. పోషణ సాధ్యం కానప్పుడు ఆసక్తి ఉన్న రైతులకు పశువులను అమ్ముకోవడమో, గోశాలలకు తరలించాలని.. ఇలా రహదారులపై వదిలితే ఎలాగని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. పెద్దపల్లి, మంథని, గోదావరిఖని పట్టణాల్లో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. రాత్రి పగలు తేడా లేకుండా పశువులు రహదారులపైనే ఉంటున్నాయి.

రహదారులపై కొట్లాడు తున్న సందర్భంలో ద్విచక్ర వాహనదా రులు, పాదచారులు గాయపడిన సందర్భాలు కోకొల్లలు. అలాగే లారీలు, టిప్పర్లు ఢీకొని పశువులు మృతి చెందిన సంఘటనలు కూడా లేకపోలేదు. అయినప్పటికీ పశుపోషకుల్లో మార్పు రావడం లేదు. పశువులు తమవని చెప్పుకోవడం తప్ప వాటి పోషణ బాధ్యతలు పూర్తిగా విస్మరిస్తున్నారు. రాత్రివేళ పశువులు రోడ్లపై తిష్ట వేయడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు హెచ్చరించినా పశువుల యజమానుల్లో స్పందన కానరావడం లేదు. ఇదిలా ఉంటే మంథని కూరగాయల మార్కెట్లో పశువుల బెడద వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. పశువులపై నియంత్రణ పూర్తిగా కరవైందని ఆందోళన వ్యక్తం చేశారు. కూరగాయల ధరలు మండిపోతుండగా, పశువులు అందిన మేరకు తింటున్నాయని వ్యాపారులు తెలిపారు. మరోవైపు మంథనిలో గోశాలకు స్థలం కేటాయించాలని పశువుల యజమానులు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించారు. పెద్దపల్లి పట్టణంలో పశువుల బెడద పెద్ద సమస్యగా మారింది. హైవేపై పశువులు తిష్ట వేస్తున్న తీరు సంతను తలపిస్తోంది. కాగా కొందరు మాంసం విక్రయదారులు రాత్రివేళ గోవులను దొంగతనంగా కబేలాలకు తరలిస్తున్నారు. రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో గోశాలకు ప్రభుత్వ భూమిని కేటాయించగా కబ్జాకు గురవుతోందని దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. అలాగే భారీ వాహనాల ప్రమాదంలో గోవులు చనిపోతున్నాయని ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని పట్టణానికి చెందిన న్యాయవాది ఠాకూర్ హనుమాన్ సింగ్ తెలిపారు. రహదారులపై పశువుల బెడదను నివారించేందుకు జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విషాదం

**పదిహేను రోజుల వ్యవధిలోనే ఇద్దరు మృతి నలుగురు అస్వస్థతకు గురి – పాము కాటు తోటే మృతి చెందినట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన**

**మెట్ పల్లి. ఆగస్టు09.నినాదం ప్రతినిధి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట కు చెందిన ఎడమల అనిరుద్ మెట్ పల్లి మండలానికి చెందిన మొండి మోక్షిత్ మల్యాల మండలం తాటి పెల్లికి చెందిన అల్లే హేమంత్ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నారు శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఇక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులు ఎడమల అనిరుద్‌ను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా విద్యార్థి పరిస్థితి మెరుగైన చికిత్స కోసం జగిత్యాల జిల్లా హాస్పిటల్ తరలించే సమయంలో మార్గ మధ్యలోనే చనిపోయినట్లు నిర్ధారించారు. ఇది జరిగిన గంటలోనే మోక్షిత్ హేమంతు లకు సైతం అస్వస్థతకు గురి కాగా వారిని కూడా మెట్పల్లి ప్రభుత్వ ఆస్తికి ఆసుపత్రికి తరలించారు. ఓ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండటంతో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.. గత 15 రోజుల కిందట అదే గురుకులంలో రాజారపు గణ ఆదిత్య అనే విద్యార్థి పిడుసు వచ్చి మృతి కాగా. మరో ఇద్దరు విద్యార్థులు కూడా అస్వస్థతకు గురి కావడం విషయం మరువక ముందే మళ్లీ ఇలాంటి ఘటన జరగడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదనకు గుర వుతున్నారు. అంతేకాకుండా వీరు ముగ్గురు కూడా పాము కాటుకే గురై ఉంటారని దీనిని స్కూల్ యాజమాన్యం చెప్పడం లేదంటూ. గత 15 రోజుల క్రితమే ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పటికీ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా మరో ముగ్గురికి అదే పరిస్థితి తీసుకురావడం విరి నిర్లక్ష్యమే కారణం అంటూ మా పిల్లల్ని మా వెంట తీసుకెళ్లడమే మాకు మేలు అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 8 గంటల సమయంలో హాస్టల్ ఆవరణలో ఒక విష సర్పాన్ని చంపినట్టు హాస్టల్లో ఉన్న విద్యార్థులు చెపుతున్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల సమయంలో కూడా ఒక పామును చంపినట్టు విశ్వాసనీయ సమాచారం. దీన్ని స్కూల్ యాజమాన్యం చెప్పడం లేదంటూ విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నారు.



**పెద్దాపూర్ గురుకుల పాఠశాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు 15 రోజులో ఇద్దరు విద్యార్థులు మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవ అందించాలని సూచించారు సంఘటన పట్ల గల కారణాలు సంబంధిత అధికారులు విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. నాయకులు జువ్వడి కృష్ణారావు పట్టణ అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరు మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు అంజిరెడ్డి జెట్టి లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు మద్దతుగా విద్యార్థి సంఘాల నేతలు



**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉస్మా నియా యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థి సంఘాల నాయకులతో పాటు ఉస్మానియా విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆదివాసీ గిరిజన వర్గాలకు అండగా ఓయూ విద్యార్థి సంఘాలు ఎల్లప్పుడు మద్దతుగా ఉంటాయని పేర్కొన్నారు.వారి హక్కుల సాధనకు నిర్వహించే ఉద్యమాలకు సైతం తమ మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్తాద్ బిస్మిల్లా జాతీయ అవార్డు గ్రహీత భాస్కర్, దర్శన్(డిబిఎస్ఎ), ఉదయ్(ఎఐఎస్ఎఫ్), వలిగొండ నరసింహ (టిఎస్ఎఫ్ జెఎసి), వేదాంథ్ మౌర్య (ఎస్ఎస్), ఎడపల్లి హరీష్(ఓయు జెఎసి), చేరాల వంశీ (జెవిఎస్)పలువురు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**



**ఖమ్మం, ఆగస్టు 9, (నినాదం న్యూస్):**
దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా పనిచేసిన ఏలేటి వెంకట్ రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శుక్రవారం టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా వెంకటరెడ్డి టీజేఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివన్నారు.

ఇళ్ల స్థలాలు వచ్చే సమయంలో వెంకట్ రెడ్డి మృతి చెందటం బాధాకరమన్నారు. జర్నలిస్టు వెంకటరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం, ఇతర సాయాలు అందించేందుకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు విజేత, టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, జానీ పాషా, యలమందల జగదీష్, నరేందర్, ఈశ్వరి, భారతి, కొరకొప్పుల రాంబాబు, కరీష అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్ రెడ్డి పానకాలరావు, రమేష్, వెంకటకృష్ణ, రోసిరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, సాయి, హుస్సేన్, వెంకటాద్రి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, యాదగిరి, కుమార్, రవి, వెంకటేష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోండి

**- సౌత్ సబ్ డివిజన్ ఐపిఓ కె గోపీనాథ్**



**పాలేరు ఆగస్టు 9(నినాదం న్యూస్)**
తపాలా శాఖ (పోస్టాఫీస్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ సౌత్ సబ్ డివిజన్ ఐపిఓ కే గోపీనాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో తపాల శాఖ ఆధ్వర్యంలో డిసిడిపి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా శాఖలో లభిస్తున్న పిఓఎస్బి ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు. తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పిపిఎఫ్, టిడి, ఎస్సిఎస్ఎస్, ఎమ్ఎస్ఎస్సీ వంటి సేవలను అందిస్తుందన్నారు. గ్రామీణ తపాలా జీవిత బీమా (ఆర్పిఎల్ఐ), ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్నవారు తపాలా జీవిత బీమా (పిఎల్ఐ), రికరింగ్తో అధిక వడ్డీ వంటి అనేక సేవలను పొందవచ్చు అన్నారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్, ఐపిపిబి ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ ఏడాదికి 520 రూపాయల ప్రీమియంతో 10 లక్షల బీమా, 755 రూపాయలతో 15 లక్షల వరకు బీమా పొందవచ్చన్నారు. ప్రతి తపాలా కార్యాలయంలో ఈ పథకాల సేవలన్నీ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓలు పెరుగు నాగేశ్వరరావు, ఎం లక్ష్మణ్, ఎస్పిఎం వివేక్, తపాలా శాఖ సిబ్బంది కణతాల గోవిందరావు, ప్రణయ్, రాకేష్, కృష్ణవేణి, వంశీ, శిరీష, ఓంకారమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎక్స్ స్టాక్ కార్పొరేషన్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రచారం

**మహేశ్వరం, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**
అంతర్జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నీరజ్ సింగ్ ఎఫ్ ఎక్స్ స్టాక్ కార్పొరేషన్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించారు. వేలం వేసిన ప్రజల నుండి 18 శాతం రాబడికి గ్యారెంటీ పేరుతో ఈ కంపెనీ కోట్లాది రూపాయలను పెట్టుబడి పెట్టిందని డాక్టర్ నీరజ్ సింగ్ చెప్పారు, ఈ కంపెనీ ఎండి దీపక్ కుమార్ మాలిక్ తనను తాను ఢిల్లీ పోలీస్ ఇన్స్పెక్టర్ అని పిలుస్తారు. అతని భార్య సోను రాణి, తనను తాను న్యాయవాది అని పిలుస్తారు. వారు భారతదేశంలోని అమాయక ప్రజల నుండి కోట్లాది రూపాయలను పెట్టుబడి పెట్టారు. ఈ కంపెనీలో ఇద్దరు పెద్ద నాయకులు నందన్ సింగ్ మెహతాకు శాశ్వతంగా మారారు. రజనీకాంత్ కుమావత్ భారతదేశ ప్రజలను ఫూల్ చేసి, వారిని ఎఫ్ ఎక్స్ స్టాక్లో పెట్టుబడి పెట్టేలా చేస్తున్నాడు. ఇలాంటి కంపెనీలు పెద్ద పెద్ద ఫైవ్ స్టార్ హోటళ్లలో సెమినార్లు పెట్టి సామాన్య ప్రజలను మోసం చేస్తాయి, ప్రజలు వారి ఆకర్షణీయమైన మాటలకు ఆకర్షితులవుతారు. వారి పొదుపు మొత్తాన్ని ఈ వ్యక్తులకు అప్పగిస్తారు. తర్వాత, ఆమె అలాంటి కంపెనీల కోసం వెతుకుతూనే ఉంటుంది. తన పెట్టుబడి పత్రాలతో పోలీసు స్టేషన్లను సందర్శిస్తూనే ఉంటుంది. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టవద్దని, లేకుంటే భవిష్యత్తులో మీరు పశ్చాత్తాపపడాల్సి వస్తుందని డాక్టర్ నీరజ్ సింగ్ హెచ్చరించారు. భారతదేశంలోని చట్టాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ లేకుండా, టీడీఎస్ లేకుండా, ఆదాయపు పన్ను లేకుండా ఈ కంపెనీ ప్రజలపై పెట్టుబడులు పెడుతుందని డాక్టర్ నీరజ్ చెప్పారు. ఈ ఇద్దరు మియాన్ బీవీలు అంటే బంటీ బబ్లీ తక్కువ సమయంలో మిలియనీర్లు అవుతారని ప్రజలను ఆకర్షించి దుబాయ్కి మారారు. లేకపోతే



వారు భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తుంది.

# సంత ఆవరణలో స్వచ్ఛదనం - పచ్చదనం



**కారేపల్లి, ఆగస్టు 09 (నినాదం న్యూస్):**
దేవాలయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని (సంత) శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీర ప్రతాప్ లు హాజరై నీడ, పండ్ల నిచ్చే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్లెలు పచ్చదనంతో సంతరించుకోవాలంటే ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని, నాటిన తరువాయి ప్రతి మొక్కను సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి నల్లమోతు శేషయ్య,జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్ చౌహాన్, మల్లెల నాగేశ్వరావు, రాందాస్, సెక్రటరీ తిలక్ కిషోర్ ఇందుర్తి సురేందర్ రెడ్డి, ఎర్ర నరసింహారావు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జాకీర్,అంగన్వాడి టీచర్ విజయ కుమారి,ఆశ సరస్వతి, తోగర శ్రీను, రంగయ్య, వాసిరెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు..

# ఇంటింటికీ మొక్కలు పంపిణీ

**స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ఇంటింటికి మొక్కల పంపిణీ**

**మొక్కలు పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శి తిలక్ కిషోర్**



**కారేపల్లి, ఆగస్టు 09 (నినాదం న్యూస్):**
స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కారేపల్లిలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య తిలక్ కిషోర్, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి తిలక్ కిషోర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలనే లక్ష్యంతో ఇంటింటికి ఆరు మొక్కలు అందజేస్తున్నట్లు తెలిపారు. నీడనిచ్చే చెట్లు లేకపోవడం, ఉన్న చోట కొట్టి వేస్తుండటంతో రానున్న రోజుల్లో మరింత వేడి వాతావరణం పెరిగే అవకాశం ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలన్న, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యత ఉండాలంటే మొక్కలు తప్పనిసరిగా పెంచాలన్నారు. ఇంటి ముందు మొక్కలు నాటితే చాలు తొలగించే వారున్నారు. అలా అయితే ఇళ్ల ముందు, కాలనీల్లో చల్లదనం, పచ్చదనం కనుమరుగయ్యే అవకాశం ఉంటుందని గమనించాలన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ గాలి, నీడనిచ్చే మంచి చెట్లను నాటి రక్షించుకునేలా చూడాలన్నారు. పరిసరాల పరిరక్షణతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంటింటి మొక్కల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేదరి వీర ప్రతాప్ (టోనీ), అనీఫ్ అంగన్వాడీ టీచర్ విజయ కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ సాయమ్మ, ఈజీఎస్ మేట్లు సరస్వతి, రవి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ పార్కులో మొక్కలు నాటిన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్ మెకానిక్ గూడ ప్రాంతంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆక్సిజన్ పార్కులో బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ ముఖ్య అతిథులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి సిబ్బంది, డివిజన్ అధ్యక్షులు సాయినాథ నేత, శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ ప్రచార కార్యదర్శి లక్కోజి మురళీకృష్ణ, జానీ, మురళి, జ్యోతి తదితర నాయకులు పాల్గొన్నారు.



## మహిళపై దురుసుగా ప్రవర్తిస్తున్న ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్

**మెట్ పల్లి :** మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు కుటుంబ సమస్యలతో వచ్చిన భార్యా. భర్తలు ఇద్దరు పోలీస్ స్టేషన్ ఆవరణలో గొడవపడ్డారు. ఇది గమనించిన ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ అశోక్‌లు సదరు మహిళ పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ భార్యాభర్తల గొడవను సర్దు మనిపించే క్రమంలో మహిళపై పోలీసులు లాఠీ తో కొట్టడంతో చాలామంది విమర్శిస్తున్నారు. ఘటనకు సంబంధించిన గొడవ పై ఉన్నతాధికారులు విచారణ చేసి మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## చేవెళ్లలో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం



**చేవెళ్ల ఆగస్టు 09(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలో ఆరోగ్య వైద్య డివిజన్ కార్యాలయంలో వైద్యులకు, పారామెడికల్ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ పాల్గొని మాట్లాడుతూ... డివిజన్ లో నూతనంగా నలుగురు కొత్త డాక్టర్లు 41 మంది పారా మెడికల్ సిబ్బంది వచ్చారని వారందరూ కూడా అన్ని కార్యక్రమాలను 100% పూర్తిగా నెరవేర్చాల న్నారు. ప్రస్తుతం స్వచ్ఛతనం పచ్చదనం పరిపూర్ణంగా చేయాలని అలాగే డ్రైడే కూడా చక్కగా నిర్వహించాలని ఫీవర్ సర్వేలు నిర్వహించాలని సిబ్బంది ఎక్కడ కూడా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. డివిజన్లో 50 ప్రభుత్వ వివిధ హాస్టల్స్ ఉన్నాయని విద్యార్థులకు అనుదిన అందుబాటులో ఉండి వారి ఆరోగ్య సంక్షేమలు చూడాలని వారం వారం హాస్టల్ కి వెళ్లి భోజన సమయంలో అక్కడ సూచి శుభ్రత గమనించాలని లోపాలు ఉంటే సరిదిద్దుకోమని సలహాలు ఇవ్వాలన్నారు. ప్రతి శుక్రవారం మరియు సోమవారం గర్భిణీ స్త్రీలను పరీక్ష చేయాలని మంగళవారం మారోగ్య మైన కార్యక్రమం నిర్వహించాలని బుధవారం శనివారం టీకా కార్యక్ర మాలు నిర్వహించాలని ఓపి సేవలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంతోష సబ్మిట్, ఆఫీసర్ బలరాం, డివిజన్లోని వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఆర్బీఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### చేవెళ్ల గ్రామ ప్రత్యేకాధికారి ఎమ్మార్వో కృష్ణయ్య



**చేవెళ్ల ఆగస్టు 09(నినాదం న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల గ్రామ ప్రత్యేక అధికారి ఎమ్మార్వో కృష్ణయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు కోసం గడ్డి మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు జంగన్నోళ్ల హరికృష్ణ, చాకలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్, పంచాయితీ సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**ఆళ్లపల్లి ఆగస్టు 9 నినాదం న్యూస్:** ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలంలో 33 కెవి మామకన్ను విద్యుత్ మరమ్మత్తులు ఉన్నందున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని వారు కోరారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**చేవెళ్ల ఆగస్టు 09(నినాదంన్యూస్):** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పనిచేసిన యువకులకు భవిష్యత్తులో పార్టీలో అధిక ప్రాధాన్యత ఉంటుంది ఇప్పటివరకు పని చేసిన యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు గుడుపల్లి పెంటా రెడ్డి . చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాసు యువజన కాంగ్రెస్ లో పనిచేసిన నాయకులు భవిష్యత్తులో గొప్ప నాయకులకు ఎదగడానికి యువజన కాంగ్రెస్ వేదికైందని యువజన కాంగ్రెస్ లో నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి మంచి వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ముఖ్య భూమిక పోషించింది యువజన కాంగ్రెస్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బందరు అగిరెడ్డి గారు, పాక్స్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి గారు, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాజి రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి గారు,దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా గారు చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ షాబాద్ మండల అధ్యక్షులు మేడిబావి బాలకృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలు సుశాంత్, కొట్టం నరసింహారెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిరుపతి, జైన్ రామ్ రెడ్డి, మల్లేశం ,గజ్జల యాదగిరి , గణపురం తరుణ్ కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ రెడ్డి, మహేందర్, నరసింహారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**చేవెళ్ల ఆగస్టు 09(నినాదంన్యూస్):** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని చేవెళ్ల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గూడుపల్లి పెంటారెడ్డి స్థానిక నాయకులతో కలిసి జెండా ను ఆవిష్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పనిచేసిన యువకులకు భవిష్యత్తులో పార్టీలో అధిక ప్రాధాన్యత ఉంటుందని, ఇప్పటివరకు పని చేసిన వారికి భవిష్యత్తులో గొప్ప నాయకులకు ఎదగడానికి యువజన కాంగ్రెస్ వేదికైందని యువజన కాంగ్రెస్ లో నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి మంచి ప్లాట్ ఫామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్య క్షులు బందరు అగిరెడ్డి గారు, పాక్స్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి గారు, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాజి రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి గారు,దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా గారు చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ షాబాద్ మండల అధ్యక్షులు మేడిబావి బాలకృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలు సుశాంత్, కొట్టం నరసింహారెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిరుపతి, జైన్ రామ్ రెడ్డి, మల్లేశం ,గజ్జల యాదగిరి , గణపురం తరుణ్ కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ రెడ్డి, మహేందర్, నరసింహారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన

చౌటుప్పల్ ఆగస్టు 9(నినాదం న్యూస్ ) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్డులోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణ మొదటి శుక్రవారం పురస్కరించుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా శ్రీ లలితా దేవి సహస్రనామ స్తోత్రం పారాయణం, శ్రీ మహాలక్ష్మి అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలు మహిళా భక్తులచే సుమారు 400మంది మహిళా భక్తులచే సంపూర్ణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గున్న రాజేందర్ రెడ్డి, యానాల ప్రభాకర్ రెడ్డి, కేవీపీ కృష్ణారావు, వెన్ రెడ్డి సంధ్య, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, ముటుకుల్లోజు నీరజ, యానాల రాధిక, బత్తుల లత, కామిశెట్టి శ్రీదేవి, గుర్రం విమల, బొబ్బిళ్ళ మాధవి, దాడి పద్మ, బొడ్డు నిర్మల, ఉప్పల కుసుమ, రాజపేట శ్రీలత, జెల్ల జ్యోతి, చెవగోని కవిత, మన్నె శివరాణి, శ్రీవాణి, లవ కుమారి, స్వప్న, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## తంగడపల్లిలో స్వచ్ఛదనం - పచ్చదనం



**చేవెళ్ల,ఆగస్టు 09 (నినాదంన్యూస్):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం - పచ్చదనం కార్యక్రమాన్ని చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలు, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తంగడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, తంగడిపల్లి ప్రత్యేక అధికారి ప్రత్యూష, ఉపాధ్యాయులు మల్లేశం, బాల్ లింగం, రామచందర్, జనార్ధన్, శ్రీకాంత్, జయశ్రీ, రామచంద్రయ్య, అనసూయ, గ్రామపంచా యతీ కార్యదర్శి శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, కరోబార్ జంగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య, భుజగారెడ్డి, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుని జన్మదిన వేడుకలు



**కొల్చారం ఆగస్టు 9( నినాదం న్యూస్)** కొల్చారం మండల సీనియర్ పాత్రికేయులు చౌరి గారి నాగభూషణం జన్మదిన వేడుకలు మండల పాత్రికేయులు, టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాగుల పంచమి రోజు సీనియర్ పాత్రికేయులు చౌరి గారి నాగభూషణం జన్మదినాన్ని పురస్కరించుకొని వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సభ్యులు, బి ఆర్ ఎస్ యువ నాయకులు పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద ఓ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణంను శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేయించి తినిపించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ నాగభూషణం పత్రికా రంగంలో అపారమైన అనుభవంతో పాత్రికేయులు అందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరితో కలుపుగోలుగా ఉంటూ అందరి మేలును కోరే ఉదార స్వభావుడన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు భూపాల్ నవీన్ వంశీ రాజు శ్రీశైలం దుర్గాప్రసాద్ రమేష్, బి ఆర్ ఎస్ నాయకులు రవీందర్ శ్రీకాంత్ మల్లేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే పర్యావరణ రక్షణ అలవర్చుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత..




**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):** విద్యార్థులు విద్యార్థి దశ నుండే పర్యావరణ రక్షణ అలవర్చుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల చేత పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం పురస్కరించుకొని శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి చైర్ పర్సన్ మొక్కలు నాటారు.అదేవిధంగా డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా హనుమాన్ బస్తి 31వ వార్డులో ఇంటి ఇంటికి వెళ్ళి వార్డు ప్రజల ఇంటి ఆవరణలలో నిల్వ ఉన్న నీటిని తొలిగించాలని సూచించారు.అంతేకాకుండా వీధులలో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయించి,ఇంటి ఇంటింటికీ పలు రకాల మొక్కలు పంపిణి చేశారు. అదేవిధంగా పాత సామాన్ల దుకాణం తనిఖీలు చేసి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరావు, స్థానిక వార్డు కౌన్సిలర్ లు గుజ్జ రవి,గెల్లి రాజలింగు,నెల్లి శ్రీలత, ఎంఈఈ సందీప్,టిపిఓ చంద్రశేఖర్,రెవెన్యూ అధికారి ప్రవీణ్, సానిటరీ ఇన్ స్పెక్టర్ వైకుంఠం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సంతోష్,టి ఎమ్ సి దుర్గయ్య, ఆర్పిలు, మున్సిపల్ సిబ్బంది,పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ లీకేజీతో ఇల్లు దగ్ధం

**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని మాదారం టౌన్



షిప్ గ్రామంలో శుక్రవారం గ్యాస్ సిలిండర్ లీకై రాదండి లక్ష్మ అనే మహిళకు చెందిన ఇల్లు దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది.అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.సమాచారం తెలుసుకున్న మండల ఎంపిడిఓ పరికిపండ్ల శ్రీనివాస్,ఆర్ ఐ అంజన్ కుమార్ లు సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.ఈ అగ్ని ప్రమాదంలో తమ అవసరాలు నిమిత్తం బాధితులు ఇంట్లో దాచుకున్న లక్ష రూపాయల నగదుతో సహా ఇతర బంగారు ఆభరణాలు,వస్తువులు దగ్ధమయినట్లు బాధితులు తెలిపారని అధికారులు పేర్కొన్నారు.మాజి జడ్ పి టి సి బానయ్య,సహకార సంఘం మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు,మాజి ఎంపిటిసి సూరం రవీందర్ రెడ్డి,ఎలక రామచందర్,మాస వెంకటస్వామి,కుష్ణపల్లి లక్ష్మణ్ తదితరులు సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇంట్లోని బట్టలు,పలు రకాల వస్తువులు పూర్తిగా దగ్ధం కావడంతోపాటు ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు లక్ష్మి అధికారులకు,పలువురు నాయకులకు విలపిస్తు ఆవేదన వ్యక్తం చేసింది.ప్రభుత్వమే తన కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఇంట్లోని గ్యాస్ సిలిండర్ లీకేజీ వల్లనే ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అధికారులు వెల్లడించారు.ఈ మేరకు మాదారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాగజ్ నగర్ ఎఫ్ఆర్ఓగా దేవిదాస్ బాధ్యతలు స్వీకరణ

**కాగజ్ నగర్ ఆగస్టు 9 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ అటవీ డివిజన్ ఎఫ్ఆర్ఓగా దేవిదాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎఫ్ఆర్ఓ ఫ్లయింగ్ స్కాడుకు బదిలీ అయ్యారు. ముగిసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కాగజ్ నగర్ ఫారెస్ట్ రేంజి పరిధి లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం శుక్రవారం తో ముగిసింది. ముగింపు సందర్భంగా ఆయా పాఠశాలల్లో మొక్కలను నాటడం జరిగింది. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ అప్పలకొండ, ఎఫ్ ఆర్ ఓ జి.దేవదాసు డిప్యూటీ రేంజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ లీకేజీ సమస్య తీర్చాలని వినతి పత్రాలు



**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని16వ వార్డులో స్థానిక ప్రభుత్వ మైనార్టీ హాస్టల్ కు సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ వాటర్ ను ఓపెన్ డ్రైనేజీ లో కలపడంతో తిలక్ స్టేడియానికి వచ్చే వాకర్స్,క్రీడాకారులకు అదేవిధంగా బస్తీవాసులు ఆ దుర్వాసనతో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని బస్తివాసులు శుక్రవారం ఆర్ డి ఓ హరికృష్ణ,మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరావు,మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వర్షాకాలం దృష్ట్యా బస్తీ ప్రజలు,క్రీడాకారులు టైఫాయిడ్,మలేరియా లాంటి విషజ్వరాల బారిన పడుతు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ విషయమై సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై ఆర్ డి ఓ,మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలిగేటి శ్రీనివాస్,రేగుంట రాజలింగు,కత్తి శ్రీనివాస్,పొడిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

### ఆశాలను వేధింపులకు గురిచేసిన

## సూపర్ వైజర్‌ను సస్పెండ్ చేయాలి




**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):**ఆశా వర్కర్లను వేధింపులకు గురిచేసి, అసభ్య పదజాలంతో దూషించిన షంషిర్ నగర్ యు పి ఎచ్ సి సూపర్ వైజర్ మధును విధుల నుండి తొలగించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశాలు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్ఓ కు వినతిపత్రం అందజేశారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతు షంషీర్ నగర్ పి హెచ్ సి ఘటనపై పూర్తి విచారణ చేసి బాధ్యులపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు ఆశా వర్కర్లను వేధింపులకు గురిచేస్తు,అసభ్యపదజాలంతో దూషించిన సూపర్ వైజర్ మధును వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని, అంతేకా కుండా జిల్లాలో ఆశాల పట్ల అధికారుల వేధింపుల ఆపాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మక్కకు అధికారులు మెరుగైన వైద్యం అందించాలని, లేనిపక్షంలో తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దండేపల్లి మండలం నర్సపూర్ గ్రామంలో రెండు నెలల క్రితం చనిపోయిన ఆశా వర్కర్ తీగల శ్యామల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,శ్యామల కూతురును ఆశా వర్కర్‌గా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ శోభ,ఆశా లు రాణి,నీరజ, కవిత, సునీత, సుజాత, నాగుబాయ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు నరేంద్ర మోడీ తీర్పు...

**బెల్లంపల్లి ఆగస్టు 9 (నినాదం న్యూస్):**ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమని,కోర్టు తీర్పును వెంటనే ఉపసంహరించుకోవాలి తెలంగాణ మాల



మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళిత రత్న కుంబాల రాజేష్ అన్నారు.ఎస్సి వర్గీకరణ కోర్టు తీర్పుపై గత మూడు రోజులుగా తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద మాట్లాడుతు ఎస్సి వర్గీకరణపై వెలువడిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పు కాదని అది ముమ్మాటికి నరేంద్ర మోడీ తీర్పే అని,ఈ తీర్పును యావత్ దళిత సమాజం తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.దేశంలోని మనువాద అగ్రకుల పార్టీలన్ని వారి అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు దేశంలోని మెజారిటీ ప్రజలైన ఎస్సి,ఎస్టి లను విభజించి వారిని బలహీనపరిచే కుట్రలో భాగమే ఇటీవల విడుదలైన సుప్రీంకోర్టు తీర్పు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు జాతీయ కార్యదర్శి దమ్మ నారాయణ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్,మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవికుమార్,జిల్లా కార్యదర్శి బడుగు తిరుపతి,చెన్నూరు మండల అధ్యక్షులు తోకల రమేష్,కార్యదర్శి బోగే సురేందర్,జిల్లా నాయకులు పెండెం సత్యం,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**సిర్పూర్, ఆగస్టు09 (నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజ కవర్గంలోని కౌటాల, చింతల మానేపల్లి మండలాల్లో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్కో ఏఈ రవీందర్ తెలిపారు. గుండాయిపేట, రవీంద్ర నగర్ విద్యుత్ ఉప కేంద్రాలలో మరమ్మతులు ఉన్నందువల్ల ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. కౌటాల మండలంలోని గుడ్లబోరి, తాటిపల్లి, గుండాయిపేట, తుమ్మిడి హెట్టి, వీర్దండి గ్రామాలలో కరెంటు సరఫరా ఉండదని ఆయన తెలిపారు. అదేవిధంగా రవీంద్ర నగర్ విద్యుత్ కేంద్రం కేంద్రంలో మరమ్మతులు ఉన్నందువల్ల రవీంద్ర నగర్, బాబాపూర్, చింతలమానేపల్లి, బాలాజీ అనుకోడ, బాబా సాగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

### మహిళలు మరియు పిల్లలకు

## చట్టాలపై అవగాహన సదస్సు




**కాగజ్ నగర్ ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** కొమరం భీమ్ జిల్లా ఎస్పీ శ్రీ డి వి.శ్రీనివాస్ రావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అడిష్నల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ఆసిఫాబాద్ జిల్లాలో షీటీమ్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని కాగజ్ నగర్ కేజీబీవీ లో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు మహిళలు పిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూమహిళలు, పిల్లల రక్షణ మరియు భద్రత, షీ టీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పోక్సో,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,ఆత్మహత్యలు,బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసేవారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందిస్తున్నామని ఏదైనా సమస్య ఉంటే లిడయల్ 100లి కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటము ఇటువంటి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగిక వేధిస్తే ఎవరైనా భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన,కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930 పై, మహిళలు మరియు బాలికలను ఎవరైనా వేధిస్తే కాగజ్‌నగర్ షి టీమ్ నంబర్ 8712670565 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ రమాదేవి మరియు శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.